రిజర్వేషన్లు, సంక్షేమ ఫలాలకే సర్వే : కడియం

స్టేషన్‌ఘన్‌పూర్‌లో సర్వేను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 9: రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు, సంక్షేమ ఫలాలు అందని వారి వివరాలు సేకరించి భవిష్యత్‌లో వారికి ప్రాధాన్యత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటి సమగ్ర సర్వే చేపట్టిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం స్టేషన్‌ఘన్‌పూర్‌లోని మోడల్ కాలనీలో సర్వేను పరిశీలించారు. శ్రీహరి మాట్లాడుతూ సర్వేతో తెలంగాణలో ఆర్థిక, రాజకీయ, సామాజిక, ఉపాధి, విద్య, ఉద్యోగ వివరాలతో పాటు కులానికి సంబంధించిన సమాచారం తెలుసుకుంటామన్నారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాల్సి వస్తే 50 శాతాన్ని సడలించాల్సి ఉందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పేదలకు సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు. మరోవైపు తెలంగాణ సమాజాన్ని కులాల వారీగా విభజిస్తున్నారని ప్రధాని మోదీ ఆరోపించడం బాధాకరమని కడియం అన్నారు. భాతర దేశం కుల వ్యవస్థపై ఏర్పడిందని, వెనుకబాటు తనం ఉన్నందుకే రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రిజర్వేషన్లు కల్పించారని తెలిపారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించాలంటూ కాలనీవాసులు కడియంకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీపీవో స్వరూపారాణి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో విజయశ్రీ, సూపర్‌వైజర్ యాసర్, ఎంపీవో నర్సింగరావు, పంచాయతీ కార్యదర్శి లింగయ్య పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో రిజర్వాయర్ నిర్మించాలి

సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్

బచ్చన్నపేట, నవంబర్ 9 : దుర్భిక్ష ప్రాంతమైన బచ్చన్నపేటలో సాగునీటి రిజర్వాయర్ నిర్మించాలని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆ పార్టీ కార్యాలయంలో బాల్‌నారాయణ అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ప్రాంతంలో సాగు, తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంకటేశ్ తెలిపారు. రిజర్వాయర్ నిర్మాణంతో సాల్వాపూర్, మన్‌సాన్‌పల్లి ప్రాంతాల్లో సాగునీటి సమస్య పరిష్కారమవుతుందన్నారు. నాయకులు మినలాపురం ఎల్లయ్య, రావుల రవీందర్‌రెడ్డి, బలరాములు, రాజు, రాములు, ఇంజ ఎల్లయ్య, ఈదమ్మ,లక్ష్మి, కల్పన పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో రేపటి ప్రజావాణి రద్దు

జనగామ చౌరస్తా, నవంబర్ 9 : జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించే 'ప్రజావాణి' కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో అధికారులు నిమగ్నమై ఉన్నందున కలెక్టరేట్‌లో ప్రజలకు అందుబాటులో ఉండరని పేర్కొన్నారు.

అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి

రామచంద్రారెడ్డి (ఫైల్)

రఘునాథపల్లి, నవంబర్ 9: అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి చెందిన ఘటన మండలంలోని రామన్నగూడెంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రామన్నగూడేనికి చెందిన మాజీ సర్పంచ్ గున్నాల రామచంద్రారెడ్డి (62) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందాడని స్థానికులు తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. గతంలో సర్పంచ్‌గా గ్రామ అభివృద్ధికి రామచంద్రారెడ్డి అందించిన సేవలను పలువురు గుర్తు చేశారు.

కట్కూర్ పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి

బచ్చన్నపేట, నవంబర్ 9 : మండలంలోని కట్కూర్ ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యలను అధికారులు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి దండుగుల మురళీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన పాఠశాలను సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ పాఠశాలలో సరైన మరుగుదొడ్లు లేక విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

WANTED

★Supervisors, Sales Exicutives, Team Leaders, Dealers for a Car & Bike Polish Company. Free Room & Cooking facility. Ph: 8019399008.
NT-339365-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

CHANGE OF NAME

I GUNDAM RAMADEVI D/o GUNDAM MALLAIAH (Old Name) H. No. 25-8-1/B Bhavani Nagar, Kazipet, Dist: Hanumakonda Pincode-506003 TG, India has been changed my Name as VERAMALLA RAMADEVI W/o VERAMALLA RAJAGOPAL (New Name) for all future purposes.

CHANGE OF NAME

★I, THOTTE SHOBHA RANI W/o THOTTE RAVI Resident of Balaji Nagar, H.No- 25-11-286/2, Kazipet. Declare that I changed my name from THOTTE SHOBHA RANI to THOTTE RANI.
NTW-000

TO-LET

★Commercial Building 3 Floors + Penthouse for Rent, Beside Akshaya Hotel, Jangaon. Ph: 8099573388.
NT-98831

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే

- ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తున్న ఎన్యుమరేటర్లు, అధికారులు
- జిల్లా కేంద్రం, మండలాల్లో సర్వేను పరిశీలించిన కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా

పెంబర్తిలో కులగణనను పరిశీలిస్తున్న అధికారులు

పాలకుర్తిలో సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్

జనగామ చౌరస్తా/లింగాలఘనపురం/బచ్చన్నపేట/నర్మెట/జనగామరూరల్/స్టేషన్‌ఘన్‌పూర్/ జఫర్‌గఢ్/పాలకుర్తి, నవంబర్ 9 : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా జరుగుతున్నది. శనివారం జిల్లా కేంద్రంలో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన సర్వేను పరిశీలించారు. గడి బజార్ మీసేవ కేంద్రం, రెడ్డి స్ట్రీట్, గుండ్లగడ్డ రైల్వే చిన్నమోరి ఏరియాల్లో ప్రజలను కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే ఫారం నింపే సమయంలో ఎన్యుమరేషన్ బ్లాకు నంబర్, జిల్లా కోడ్, మండల కోడ్, ఈబీ నంబర్, కుటుంబ క్రమ సంఖ్య తప్పనిసరిగా రాయాలన్నారు. ప్రతి కుటుంబ సభ్యుడి వివరాలను నమోదు చేయాలని పేర్కొన్నారు. ఏ ఒక్క ఇంటిని విడవకుండా ఇది వరకే రూపొందించుకున్న ఇళ్ల బ్లాక్ జాబితా ప్రకారం తప్పులు లేకుండా పారదర్శకంగా సర్వే ఫారంను నింపాలని ఆయన ఆదేశించారు. ప్రతి కుటుంబం నుంచి సేకరించిన సర్వే వివరాలను ఇతరులకు తెలియపర్చకుండా గోప్యంగా ఉంచాలన్నారు. ఎన్యుమరేటర్లు చేస్తున్న సర్వే తీరును సూపర్‌వైజర్లు, స్పెషల్ ఆఫీసర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ ఆర్డీవో గోపీరామ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. మరోవైపు లింగాలఘనపురం మండలం నెల్లుట్లలో జరుగుతున్న సర్వేను కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా పరిశీలించారు.గ్రామాల్లో వలస వెళ్లిన వారి వివరాలను వారి బంధువు ద్వారానో, పక్కింటివారితో నైనా ఫోను ద్వారా వివరాలు సేకరించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆండాలు, జడ్పీ సీఈవో సరిత, సమ్మక్క, మంజుల, పంచాయితీ కార్యదర్శి రొండ్ల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లోనూ కొనసాగుతున్న సర్వే

బచ్చన్నపేట మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటా సర్వే ప్రారంభమైంది. సర్వే తీరును సూపర్‌వైజర్లు, మండల పరిషత్, జిల్లా అధికారులు పర్యవేక్షించారు. మొదటి రోజు ఎన్యుమరేటర్లు ప్రజల నుంచి వివరాలు సేకరించారు. ఎంపీడీవో మల్లికార్జున్, తహసీల్దార్ ప్రకాశ్‌రావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. నర్మెట మండలంలో మొదటి రోజు సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభమైంది. 70 ప్రశ్నలతో కూడిన సర్వే పత్రాలను ఎన్యూమరేటర్లు ఇంటింటికీ వెళ్లి చెబుతూ వివరాలు నమోదు చేస్తున్నారు. సర్వే తీరును మండల ప్రత్యేకాధికారి, మిషన్ భగీరథ ఈఈ వైద్యం శ్రీకాంత్, తహసీల్దార్ కేవీ రామానుజాచారి, ఎంపీడీవో అరవింద్ పరిశీలించారు. వీరు నర్మెట, ఆగాపేట, ఇసుకబాయితండా, గుంటూరుపల్లి గ్రామాల్లో పర్యటించి సర్వే వివరాలను తెలుసుకున్నారు. జనగామ మండలంలోని అన్ని గ్రామాల్లో ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించారు. ఇళ్లకు తాళాలు వేసి వ్యవసాయ పనులకు వెళ్లిన వారి వివరాలను తర్వాత సేకరిస్తామన్నారు. ఎంపీడీవో ఉప్పగల్లు సంపత్ కుమార్, మండల ప్రత్యేక అధికారి నరేంద్ర, తహసీల్దార్ హుస్సేన్ పరిశీలించారు. స్టేషన్‌ఘన్‌పూర్ మండలం విశ్వనాథపురం, చంద్రుతండాలో సర్వేను కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ పరిశీలించారు. ఆలస్యమైనా అన్ని వివరాలను నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. డీపీవో స్వరూపారాణి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో విజయశ్రీ, ఎంపీవో నర్సింహారావు, పంచాయతీ కార్యదర్శులు లింగయ్య, శారద పాల్గొన్నారు. జఫర్‌గఢ్ మండలం తిమ్మంపేట, ఏబీ తండా, దుర్యానాయక్‌తండా, రేగడితండా, జఫర్‌గఢ్ గ్రామాల్లో నిర్వహిస్తున్న సర్వేను ప్రత్యేకాధికారి రాధాకిషన్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుమన్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పాలకుర్తి మండల కేంద్రంతోపాటు గూడూరులో కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా ఇంటింటి సర్వేను పరిశీలించారు. సర్వేలోని ప్రతి ప్రశ్న చదువుతూ ఎన్యూమరేటర్‌తో ఫారం నింపించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుశీల, తహసీల్దార్ పీ శ్రీనివాస్, ఎంపీడీవో ఆవుల రాములు, ఆర్ఐ రాకేశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

జఫర్‌గఢ్ మండలం రేగడితండాలో సర్వేను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి రాధాకిషన్

రాములోరి బ్రహ్మోత్సవాలను శాంతియుతంగా నిర్వహించాలి

జీడికల్ ఆలయంలో మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్‌రెడ్డి

లింగాలఘనపురం, నవంబర్ 9 : మండలంలోని జీడికల్‌లో ఈ నెల 14 నుంచి 27వ తేదీ వరకు జరిగే సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలను శాంతియుతంగా నిర్వహించాలని జనగామ రూరల్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం జీడికల్ ఆలయ పరిసరాలను ఆయన పరిశీలించారు. సీఐ మాట్లాడుతూ ఆలయ ఆవరణలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. జాతరకు వచ్చే భక్తులకు అవాంచనీయ సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఆకతాయిలపై పోలీసుల నిఘా ఉంటుందని, భక్తులు నిర్భయంగా జాతరకు వచ్చి స్వామివారి కల్యాణ వేడుకలను తిలకించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఏలె మూర్తి, ఆలయ ఈవోలు వంశీ, కేకే రాములు, ఎస్సై శ్రావణ్‌కుమార్, ఆలయ సిబ్బంది భరత్‌కుమార్, మల్లేశం, మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి శివకుమార్, పూజారులు భార్గవాచార్యులు, మురళీధరాచార్యులు , శంకర్ పాల్గొన్నారు.

రూ.55 వేల విలువైన మద్యం సీజ్

రఘునాథపల్లి, నవంబర్ 9: ఎలాంటి అనుమతులు లేకుండా బెల్టుషాపు నిర్వహిస్తున్న ఓ వ్యక్తి వద్ద నుంచి రూ.55 వేల 630 విలువైన మద్యాన్ని పోలీసులు సీజ్ చేశారు. ఎస్సై నరేశ్‌యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రామన్నగూడెంలో కాసర్ల భాస్కర్‌రెడ్డి మద్యం షాపు నిర్వహిస్తున్నాడనే పక్కా సమచారం మేరకు శనివారం పోలీసులు గ్రామానికి వెళ్లి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రూ.55 వేల 630 విలువైన సుమారు 52 లీటర్ల మద్యం లభించడంతో సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా బెల్టుషాపులు నిర్వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

ట్రాన్స్‌ఫార్మర్‌లో కాపర్ వైర్ చోరీ

ధ్వంసమైన ట్రాన్స్‌ఫార్మర్

దేవరుప్పుల, నవంబర్ 9: మండలంలోని గొల్లపల్లి శివారులో వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్ ఎస్ఎస్-50లో కాపర్ వైర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. శుక్రవారం అర్ధరాత్రి దుండగులు విద్యుత్ వైర్లు కట్ చేసి ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేశారు. అనంతరం అందులోని రాగి తీగలను ఎత్తుకెళ్లారు. జరిగిన ఘటనపై శనివారం రైతులు విద్యుత్ అధికారులకు తెలిపారు. కొంతకాలంగా ట్రాన్స్‌ఫార్మర్లలో కాపర్‌వైర్ చోరీ జరుగుతున్నదని, పోలీసులతో నిఘా పెంచి అరికట్టాల్సి ఉందని రైతులు కోరారు.

సన్న, దొడ్డురకం ధాన్యాన్ని వేర్వేరుగా కాంటా వేయాలి

అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న రోహిత్‌సింగ్

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 9 : కొనుగోలు కేంద్రాల్లో సన్న, దొడ్డు రకం ధాన్యాన్ని వేర్వేరుగా ఏర్పాటు చేసి కాంటా వేయాలని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ అన్నారు. మండలంలోని విశ్వనాథపురం, ఇప్పగూడెం గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఆయన పరిశీలించారు. సన్న రకం ధాన్యానికి ముందుగా కాంటా నిర్వహించి క్వింటాలుకు రూ.500 బోనస్ వచ్చేలా చూడాలని నిర్వాహకులను ఆదేశించారు. ఏఈవోలు రైతులకు టోకెన్ ఇచ్చిన వెంటనే కాంటా నిర్వహించి మిల్లులకు తరలించాలన్నారు. ఓపీఎంస్ యాప్‌లో నమోదు చేసి రైతుల అకౌంట్‌లో వెంటనే డబ్బులు జమయ్యేలా చర్యలు తీసుకోవాలని రోహిత్‌సింగ్ సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్ఐ సతీశ్, డీసీవో మురళీరమణ, డీటీసీఎస్ శ్రీనివాస్, కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జులు ఐత సంతోష్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు న్యాయసహాయం అందించడమే ధ్యేయం

సైకిల్ యాత్రలో జడ్జి రవీంద్రశర్మ, డీసీపీ రాజమహేంద్రనాయక్

జనగామ చౌరస్తా, నవంబర్ 9 : నేషనల్ లీగల్ సర్వీస్ డేను పురస్కరించుకుని శనివారం జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా చైర్మన్, జడ్జి డీ రవీంద్ర శర్మ నేతృత్వంలో సైకిల్ యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రశర్మ మాట్లాడుతూ పేదలకు ఉచితంగా న్యాయ సహాయం అందించడం లీగల్ సర్వీస్ అథారిటీ ముఖ్యమైన విధి అన్నారు. లోక్ అదాలత్ ద్వారా కక్షిదారుల మధ్య కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న అనేక కేసులను రాజీ కుదర్చడం, విద్యా సంస్థల్లో ర్యాగింగ్ నివారణ కోసం అవగాహన కార్యక్రమాలు చేపడుతామని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీలు, మహిళలు, పిల్లలు, వృద్ధులకు చట్టాల గురించి వివరించి న్యాయ సహాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార జిల్లా కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సీ విక్రమ్, వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ పార్థసారథి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చంద్రరుషి, లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ రవీందర్, పోచయ్య, న్యాయవాదులు పాల్గొన్నారు.

బాధితులకు సాయం అందించాలి

జనగామ చౌరస్తా, నవంబర్ 9 : ఇటీవల జనగామ పట్టణంలోని విజయ షాపింగ్ మాల్‌లో జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో తీవ్రంగా నష్టపోయిన దుకాణదారులకు ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి కోరారు. ఈ మేరకు శనివారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాకు బాధితులు వినతిపత్రం అందజేశారు. కనకారెడ్డి మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో చుట్టుపక్కలున్న దుకాణదారులు సర్వం కోల్పోయారని తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్ రిజ్వాన్ బాషా సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వం తరపున బాధి తులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నాయకులు బూడిద గోపి, బాధిత వ్యాపారులు స్వర్గం శ్రీనివాస్, స్రవంతి, బెలిదె రాజ శేఖర్, పిట్టల విశ్వనాథం, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేయించాలి

జనగామ రూరల్, నవంబర్ 9 : గాలికుంటు వ్యాధి నివారణకు పశువులకు టీకాలు వేయించాలని మండల పశువైద్యుడు డాక్టర్ శ్రీకాంత్ రైతులకు సూచించారు. శనివారం మండలంలోని పెద్దపహాడ్‌లో పశువులకు, లేగదూడలకు టీకాలు వేశారు. శ్రీకాంత్ మాట్లాడుతూ ఆడ దూడలు పుట్టేలా లింగ నిర్ధారణ చేసేందుకు పశువైద్యశాల అందుబాటులో ఉందన్నారు. దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పాడి రైతులకు మందులు పంపిణీ చేశారు. వైద్య సిబ్బంది జైపాల్‌రెడ్డి, హఫీజ్, పరశురాములు, అబ్బయ్య, నర్సింహులు, పాల కేంద్రం అధ్యక్షుడు రజినీకాంత్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలకు విద్యార్థి గౌతమ్ ఎంపిక

సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థి గౌతమ్‌తో ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రావు, ఉపాధ్యాయులు

జనగామ చౌరస్తా, నవంబర్ 9 : జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలకు జనగామ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ 7వ తరగతి విద్యార్థి జీ గౌతమ్ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ పీ శ్రీనివాస్‌రావు తెలిపారు. ఈ నెల 12, 13, 14 తేదీల్లో జమ్మూ కాశ్మీర్‌లో జరిగే పోటీల్లో గౌతమ్ పాల్గొంటారని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చిన గౌతమ్ జాతీయ స్థాయిలోనూ రాణించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం క్రీడాకారుడు గౌతమ్‌ను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ ఏ కిషన్, పీఈటీ వేణు, వైస్ ప్రిన్సిపాల్ నర్సింహులు గౌడ్, స్టాఫ్ ప్రెసిడెంట్ కే వేణు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సర్వేలో ప్రజల సందేహాలను నివృత్తి చేయాలి

కలెక్టర్‌తో వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క

జనగామ చౌరస్తా, నవంబర్ 9 : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ప్రజలకు ఎదురయ్యే సందేహాలను నివృత్తి చేస్తూ ఎన్యుమరేటర్లు ముందుకు సాగాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి సీఎస్ శాంతి కుమారి, కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియాతో కలిసి ఆయన జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషాతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ సర్వే ప్రక్రియలో ఎన్యుమరేటర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సర్వేలో భాగస్వాములయ్యేలా అధికారులు ఆహ్వానించాలని కోరారు. ప్రజల సమగ్ర సమాచారం సేకరణతో అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి ఉపయోగపడాలన్నారు. ఇప్పటి వరకు హౌస్ లిస్టింగ్ సర్వేను విజయవంతంగా నిర్వహించారని, అదే ఉత్సాహంతో సర్వే ఆసాంతం పూర్తి చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా సర్వే ప్రక్రియ ముందుకు సాగడంలో భాగస్వామ్యమైన జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, ఎన్యుమరేటర్లు, ప్రణాళిక శాఖ అధికారులను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ సందర్భంగా అభినందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు పింకేశ్‌కుమార్, రోహిత్‌సింగ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

దాడిలో ఒకరికి తీవ్రగాయాలు

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 9 : బీరు సీసాతో తలపై బాదడంతో ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన మండల కేంద్రంలో శనివారం జరిగింది. బాధితుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన మోటం ప్రభుదాస్, రాణి దంపతులకు సంబంధించిన పంచాయతీపై పెద్ద మనుషులు చర్చిస్తున్నారు. ఈ క్రమంలో మోటం శ్రీనివాస్, మోటం దాసు, మోటం భిక్షపతి, కిరణ్ అనే వ్యక్తులు కడమంచి ప్రశాంత్, కడమంచి పాల్‌రాజ్‌పై ఖాళీ బీరు సీసా, రాళ్లతో దాడి చేశారు. దీంతో కడమంచి ప్రశాంత్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడిని వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానకు తరలించారు. పోలీస్ స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేశారు.

చుక్కా సత్తయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఒగ్గు కళాకారులు

ఒగ్గుకథ పితామహుడు చుక్క సత్తయ్య

బచ్చన్నపేట, నవంబర్ 9 : ఒగ్గుకథ పితామహుడు చుక్క సత్తయ్య జానపద కళలకు అందించిన సేవలు మరువలేనివని పలువురు కళాకారులు అన్నారు. చుక్క సత్తయ్య వర్ధంతిని పురస్కరించుకుని శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో పలువురు మాట్లాడారు. ఒగ్గుబీర్ల కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎనుగుల కనకయ్య, ప్రధాన కార్యదర్శి జంగిటి సిద్ధులు మాట్లాడుతూ అతి ప్రాచీన కళారూపం ఒగ్గు కథను మారుమూల పల్లెల నుంచి దేశ, విదేశాలకు విస్తరింప చేసిన చుక్క సత్తయ్య సేవలను కొనియాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఆయన ఎన్నో అవార్డులు అందుకున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కుమార్, సురేశ్, రమేశ్, సత్తయ్య, రమేశ్, రాములు, పోశయ్య, పర్షయ్య, నాగరాజు పాల్గొన్నారు.

బీరువాను హెచ్ఎంకు ఇస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

సామాజిక సేవే లయన్స్‌క్లబ్ లక్ష్యం

నర్మెట, నవంబర్ 9: మండలంలోని హన్మంతాపూర్ ప్రాథమిక పాఠశాలకు లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ పూర్వ అధ్యక్షుడు పబ్బా చంద్రశేఖర్ ఆర్థిక సాయంతో పూర్వ జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు శనివారం బీరువాను అందించారు. ఈ సందర్భంగా పరశురాములు మాట్లాడుతూ సమాజంలో అవసరార్థులకు సేవ చేయాలనే లక్ష్యంతో 1917లో స్థాపించిన లయన్స్‌క్లబ్ ప్రపంచం నలుమూలలా విస్తరించిందన్నారు. అనంతరం చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు, విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్లు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, ప్రధానోపాధ్యాయుడు దూడల రమేశ్ పాల్గొన్నారు.

చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

బాప్టిస్టు చర్చిలో వార్షికోత్సవ వేడుకలు

తరిగొప్పుల, నవంబర్ 9 : మండల కేంద్రంలోని సెంటినరీ తెలుగు బాప్టిస్టు చర్చిలో 122వ వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. సంఘ